# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 25-12-2025** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **అమరావతిలో ఏర్పాటు చేసిన వాజ్‌పేయీ విగ్రహాన్ని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ రోజు ఆవిష్కరించారు.**

2. **గిరిజన విద్యార్థులకు ఉపకారవేతనం నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణి వెల్లడించారు.**

3. **క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధ్యానతనిస్తోందని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు.**

4. **తిరుపతిలో జరిగే "భారతీయ విజ్ఞాన్ సమ్మేళనం" కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రేపు పాల్గొంటారు.**

5. **రాష్ట్రవ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.**

==========================

భారత రత్న, మాజీ ప్రధాన మంత్రి అటల్ బీహారి వాజ్ పేయి జయంతిని ఈరోజు జరుపుకుంటున్నాము. వాజ్ పేయి జయంతిని కేంద్ర ప్రభుత్వం జాతీయ సుపరిపాలనా దినోత్సవంగా నిర్వహిస్తోంది. ఈసందర్భంగా దేశానికి ఆయన అందించిన సేవలను ప్రజలు స్మరించుకుంటున్నారు. ప్రస్తుత మధ్యప్రదేశ్లోని గ్వాలియర్ లో 1924 డిసెంబరు 25వ తేదిన వాజ్ పేయి జన్మించారు. 1996 నుండి 2004వ సంవత్సరం వరకు మూడు పర్యాయాలు వాజ్ పేయి ప్రధానమంత్రిగా దేశానికి సేవలు అందించారు. ఆయన ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో పోఖ్రాన్ అణు పరీక్షలు జరిగాయి. పాకిస్తాన్లో జరిగిన కార్గిల్ యుద్ధంలో భారత్ ఘన విజయం సాధించింది. దేశ ఆర్థిక వ్యవస్థకు రహదారులు అత్యంత కీలకమని భావించిన ఆయన జాతీయ రహదారుల విస్తరణ కోసం స్వర్ణ చతుర్భుజి ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన, పాఠశాల విద్యాభివృద్ధి కోసం సర్వశిక్ష అభియాన్ వంటి పథకాలను ప్రవేశపెట్టారు. వాజ్ పేయి తన 94వ ఏట 2018 ఆగష్టు 16వ తేదిన ఢిల్లీలో తుదిశ్వాస విడిచారు. వాజ్ పేయి జయంతి సందరరేగా పార్లమెంటులో ఆయన చేసిన ఉపన్యాసంలోని కొంత భాగాన్ని ఇప్పుడు విందాం

వాయిస్ 20 సెకన్స్

మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయీ జయంతి సందర్భంగా విజయవాడలోని లోక్ భవన్ లో నిర్వహించిన 'సుపరిపాలన దినోత్సవం' లో రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ఈ రోజు పాల్గొన్నారు. ఇందులో భాగంగా అటల్ బిహారీ వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి గవర్నర్ నివాళులర్పించారు. అనంతరం గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ, వాజ్‌పేయీ గొప్ప వక్త, కవి అని సమాజంలోని అణగారిన వర్గాల హక్కుల కోసం కృషి చేసిన పరిపాలన దక్షకుడు అని అన్నారు. స్థిరమైన అభివృద్ధి, సామాజిక న్యాయం, పౌరుల సాధికారత వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ సుపరిపాలన అందించారని గవర్నర్ పేర్కొన్నారు.

---------------------------

మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయీ జయంతిని పురస్కరించుకుని రాజధాని అమరావతిలోని వెంకటపాలెంలో ఏర్పాటు చేసిన 13 అడుగుల కాంస్య విగ్రహాన్ని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ రోజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మతో పాటు రాష్ట్ర మంత్రులు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ పాల్గొన్నారు. విగ్రహావిష్కరణ అనంతరం ఏర్పాటు చేసిన సుపరిపాలన దినోత్సవ బహిరంగా సభలో శివరాజ్ సింగ్ చౌహన్ మాట్లాడుతూ, భారత దేశ విదేశాంగ విధానానికి వాజ్‌పేయీ గొప్ప రూపకల్పన చేశారని చెప్పారు. అయన పరిపాలన నేటికీ సూర్తీనిస్తుందని తెలిపారు. అంతకుముందు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ,

వాయిస్ 32 సెకన్లు

---------------------------

రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన విద్యార్థులకు ఉపకారవేతనం -స్కాలర్ షిప్‌లకు సంబంధించిన నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఈ రోజు ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన విద్యార్థులకు సంబంధించిన పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ బకాయిలను ఇప్పటికేప్రభుత్వం విడుదల చేసినట్లు తెలిపారు. తాజాగా 2025-26 విద్యా సంవత్సరంలో ప్రస్తుతం అర్హులైన విద్యార్థులకు నిధులను విడుదల చేసినట్లు చెప్పారు. ఇప్పటి వరకు మొత్తం 100 కోట్ల 93 లక్షల రూపాయలను విడుదల చేశామని, దీని ద్వారా 59,297 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుందని తెలిపారు. పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు, వైద్య సౌకర్యాలు కల్పిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.

---------------------------

రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధ్యానతనిస్తోందని హోంశాఖ మంత్రి వి.అనిత తెలిపారు. విజయవాడలో జరుగుతున్న 87వ సీనియర్ జాతీయ బ్యాడ్మింటన్ పోటీలలో మంత్రి నిన్న పాల్గొన్నారు. ఈ సందర్భగా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు బ్యాడ్మింటన్ ను ఆడారు. అనంతరం ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ, శారీరిక దృఢత్వంతో పాటు, మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయని చెప్పారు. క్రీడాకారులకు ప్రభుత్వం అనేక ప్రోత్సాహాలను అందిస్తోందని మంత్రి పేర్కొంటూ,

వాయిస్ 24 సెకన్లు

---------------------------

తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో జరిగే భారతీయ విజ్ఞాన్ సమ్మేళనం కార్యక్రమంలో

ముఖ్యమంత్రి  నారా చంద్రబాబు నాయుడు రేపు  పాల్గొననున్నారని జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. సమ్మేళనం జరగనున్న ప్రాంతంలో  భద్రతా ఏర్పాట్లను ఆయన ఈ రోజు  పరిశీలించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ,రేపటి నుంచి ప్రారంభం కానున్న ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆర్ఎస్ఎస్ సర్ సంఘచాలక్ మోహన్ భగవత్ పాల్గొననున్నారని చెప్పారు. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని,.. దేశవ్యాప్తంగా వెయ్యిమందికిపైగా శాస్త్రవేత్తలు, ప్రముఖులు ఈ సమ్మేళనానికి హాజరుకానున్నారని  తెలిపారు.

--------------------------

రాష్ట్రవ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. రాష్ట్రంలోని పలు  జిల్లాలోని చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలను నిర్వహిస్తున్నారు. ఏలూరు, ఎన్టీఆర్ పశ్చిమగోదావరి, ప్రకాశం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో  స్థానిక శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా క ృషా?జిల్లా మచిలీపట్నంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో రాష్ట్ర గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ,

వాయిస్ 26 సెకన్లు

--------------------------

విజయవాడ నగరపాలక సంస్థ  పరిధిని విస్తరించి గ్రేటర్ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ గా విస్తరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోరామనివిజయవాడ పార్లమెంట్ సభ్యులు  కేశినేని శివనాథ్ తెలిపారు. ఈ మేరకు  శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ తో  కలిసి  ముఖ్యమంత్రికి ఈ రోజు ప్రతిపాదనలు అందజేశామని ఒక ప్రకటనలో తెలిపారు.విజయవాడ అభివ ృద్ధికి  విస్తరణ  అవసరమని, దీరకాలంగా అపరిష్క ృతంగా  వున్న  గ్రేటర్ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్  ఏర్పాటు పై సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. నగర పరిసరాల్లోని 75 గ్రామాలు విలీనమై గ్రేటర్ విజయవాడ కార్పొరేషన్ ఏర్పాటు జరిగితే పారిశ్రామిక కారిడార్లు, ఐటీ పార్కులు, పర్యాటక పెట్టుబడులకు మరింత ప్రోత్సాహం లభించి, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని ముఖ్యమంత్రికి వివరించామన్నారు. ఈ ప్రతిపాదన పై  మఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని శివనాథ్ తెలిపారు.

--------------------------

భవిష్యత్ అవసరాల దృష్ట్యా విశాఖపట్నం రైల్వే స్టేషన్ లో  సౌకర్యాల కల్పనకు రైల్వేబోర్డు సుముఖత వ్యక్తం చేసిందని విశాఖ పార్లమెంటు సభ్యులు ఎం .శ్రీ భరత్ తెలిపారు.  విశాఖపట్నం రైల్వే స్టేషన్ లో ఆయన నిన్న పర్యటించి అభివృద్ధి పనులపై  అధికారులతో సమీక్షించారు. అనంతరం భరత్ మాట్లాడుతూ, ప్రస్తుతం సేష్టన్ లోని 8 ప్లాట్ ఫామ్ లని 14 కి పెంచనున్నట్లు వివరించారు.  కొత్త స్టేషన్ నిర్మాణ భవనాల్లో ప్రయాణీకులు వేచివుండేలా  విశ్రాంతి వసతి సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

====================